ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ  వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 28.11.2024 సమయం.07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఝార్ఖండ్  శాసనసభ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ఝార్ఖండ్ ముక్తి మోర్చా నాయకుడు హేమంత్ సోరెన్ ఈ రోజు ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయనున్నారు.
2. ప్రస్తుతం పాన్ కార్డులు కలిగి ఉన్నవారు క్యూఆర్ కోడ్‌తో వస్తున్న కొత్త కార్డు కోసం తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాల్సిన పనిలేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.
3. గాజాలో కాల్పుల విరమణ, బందీల విడుదల కోసం టర్కీ, ఈజిప్టు, ఖతార్ నాయకులతో చర్చలు జరుపుతామని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తెలిపారు.
4. బంగాళాఖాతంలో ఫెంగల్ తుపాను సాయంత్రానికి తీవ్ర వాయుగుండంగా మారనుంది. ఈ నెల 30న తమిళనాడులోని కారైకల్ – మహాబలిపురం మధ్య తీరం దాటనుంది.

---------------------

**JHARKHAND CM - SWEARING-IN**

ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన జార్ఖండ్ ముక్తి మోర్చ నేత హేమంత్ సోరెన్ ఈ రోజు ఆ రాష్ట్ర 14వ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయనున్నారు.

రాంచీలోని మొరహాబాదీ మైదానంలో సాయంత్రం 4 గంటలకు సోరెన్ తో గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్ ప్రమాణం చేయించనున్నారు. ఈ కార్యక్రమానికి పలు రాజకీయ పార్టీల అగ్రనేతలు హాజరుకానున్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, ఢిల్లీ మాజీ ముఖ్యమంరి అరవింద్ కేజ్రీవాల్, సమాజ్ వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ తదితరులు హాజరకానున్నారు.

**NSD**

-----------------------

**RS-LS- ADJOURN:**

ప్రముఖ వ్యాపార సంస్థ లంచం ఇచ్చినట్టు వచ్చిన ఆరోపణలపై ప్రతిపక్షాలు గందరగోళం సృష్టించడంతో పార్లమెంటు ఉభయ సభలు నేటికి వాయిదా పడ్డాయి. రాజ్యసభ మొదటి వాయిదా తర్వాత నిన్న తిరిగి సమావేశమైనప్పుడు, కాంగ్రెస్, వామపక్ష, డిఎంకె, టిఎంసి, ఎస్పి, ఆప్, ఇతర సభ్యులు సభను రోజంతా వాయిదా వేయాలని నినాదాలు చేశారు. లోక్సభలో కూడా కాంగ్రెస్, సమాజ్వాదీ పార్టీ, డిఎంకె, టిఎంసి, ఇతర ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేస్తూ సభా వేదిక వద్దకు దూసుకెళ్లారు. సంయమనం పాటించాలని సభాపతి సభ్యులకు పదే పదే విజ్ఞప్తి చేసినప్పటికి వారు తమ నిరసనను కొనసాగించారు. దీంతో సభను నేటికి వాయిదా వేశారు.

**NSD**

-----------------------

**LS-WAQF:**

దేశంలో దాదాపు 59 వేల వక్ఫ్ ఆస్తులు ఆక్రమణకు గురయ్యాయని కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు లోక్‌సభకు తెలిపారు. వక్ఫ్ చట్టంలోని నిబంధనల ప్రకారం, ఆక్రమణలు, వక్ఫ్ ఆస్తుల ఆక్రమణలపై చట్టపరమైన చర్యలు తీసుకునే అధికారం రాష్ట్ర వక్ఫ్ బోర్డు ముఖ్య కార్యనిర్వాహణాధికారికి ఉందని లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానంలో మంత్రి తెలిపారు.

**NSD**

--------------------

## JPC WAQF - OPPOSITION MPs

సంయుక్త పార్లమెంటరీ కమిటీ **JPC** - పలు రాష్ట్రాల వక్ఫ్ బోర్డుల వాదనలు వినకుండా, ఈనెల 29న లోక్‌సభలో ముసాయిదాను ప్రవేశపెట్టనున్నట్టు ప్రకటించిందని ఆరోపిస్తూ ప్రతిపక్ష పార్టీల ఎంపీలు సమావేశం నుంచి వాకౌట్ చేశారు. **JPC** పదవీకాలాన్ని పొడిగించాలని ప్రతిపక్ష నేతలు డిమాండ్ చేశారు. ఈ కమిటీ - బీహార్, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో పర్యటించలేదని, ఢిల్లీ, జమ్మూ కాశ్మీర్, పంజాబ్, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాలు - తమ మాట వినలేదని, ఈ ప్రక్రియను కమిటీ సీరియస్‌గా తీసుకోలేదని ఆప్ ఎంపీలు ఆరోపించారు.

**NSD**

------------------------------

## PARL - BANGLADESH ATTACK REAX

బంగ్లాదేశ్‌లో హిందువులపై జరిగిన దాడి విషయంలో ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకోవాలని కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ కోరారు. పార్లమెంట్ వెలుపల ఆయన విలేఖరులతో మాట్లాడుతూ... బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం ఛాందసవాదుల

కబంధ హస్తాల్లో ఉందని ఈ సంఘటన ప్రతిబింబిస్తోందని అన్నారు. ఇలాంటి దాడులు మానవత్వానికి విరుద్ధమని, ఈ విషయంలో కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీల మౌనంగా ఎందుకు ఉన్నారని మంత్రి ప్రశ్నించారు.

**NSD**

--------------------------

**LS-OTT:**

సామాజిక మాధ్యమంలో అసభ్యకరమైన అంశాలను అరికట్టేందుకు ఇప్పటికే ఉన్న చట్టాలను ఖచ్చితంగా మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. లోక్‌సభలో అనుబంధ ప్రశ్నలకు అశ్విని వైష్ణవ్ సమాధానం చెబుతూ... ఈనాడు సామాజిక మాధ్యమంలో పత్రికా స్వేచ్ఛకు పెద్ద వేదికగా ఉండగా, మరోవైపు అందులో సంపాదకీయమైన పరిశీలన లేకపోవడం వల్ల అనేక రకాల అసభ్యకరమైన కంటెంట్ ప్రసారం అవుతోందని తెలిపారు.

**NSD**

----------------------

**BAL VIVAH:**

దేశ వ్యాప్తంగా బాల్యవివాహాలను నిరోధించేందుకు ఉద్దేశించిన బాలవివాహముక్త భారత్ అనే జాతీయ ప్రచార కార్యక్రమాన్ని మహిళా శిశు అభివృద్ధి మంత్రి అన్నపూర్ణ దేవి న్యూఢిల్లీలో ప్రారంభించారు. భారతదేశంలో బాల్య వివాహాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... బాల్య వివాహాలకు వ్యతిరేకంగా దృష్టి సారించవలసిన 130

జిల్లాలను ప్రభుత్వం గుర్తించిందని అన్నారు. బాల్య వివాహాలు నేరాల కిందకు వస్తాయని, మానవ హక్కుల ఉల్లంఘన కింద పరిగణించవలసి వస్తుందని మంత్రి తెలిపారు. దేశంలో బాల్య వివాహాల మహమ్మారిని రూపు మాపేందుకు ప్రభుత్వం నిరంతరాయంగా కృషి చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. ఒక ప్రత్యేక పోర్టల్ ను మంత్రి ప్రారంభించారు.

**NSD**

-----------------------

**VB QUIZ:**

చారిత్రాత్మక వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ సమావేశంలో భాగస్వాములయ్యేలా చేసే క్విజ్‌లో పాల్గొనాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ యువకులను కోరారు. వికసిత్ భారత్ ఛాలెంజ్ అనేది నాలుగు-దశల పోటీ, కాగా ఇందులో యువకులు పాల్గొని, తమ ఆలోచనలను అందించాలని ఆహ్వానిస్తున్నారు. నవంబర్ 25 నుండి వచ్చే నెల 5 వరకు ఆల్-ఇండియా డిజిటల్ క్విజ్ పోటీతో ఛాలెంజ్ ప్రారంభమవుతుంది. ఈ పోటీలో 15 నుండి 29 సంవత్సరాల మధ్య వయస్సు గల వారు పాల్గొనవచ్చు.

**NSD**

-----------------------------

## BJP-EVM ALLEGATIONS

ఈవీఎంలపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే చేసిన వ్యాఖ్యలను బీజేపీ విమర్శించింది. ఎన్నికల్లో ఓడిపోయినప్పుడే కాంగ్రెస్ ఈవీఎంలపై ప్రశ్నలు వేస్తుందని, దాదాపు ప్రతి రాష్ట్రంలోను ప్రజలు కాంగ్రెస్‌ను ఓడించారని బీజేపీ

అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర అన్నారు. జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా బీజేపీ కంటే కాంగ్రెస్ తక్కువ సీట్లు గెలుచుకుందని, మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని మహాయుతి భారీ మెజార్టీతో విజయం సాధించగా, కాంగ్రెస్ దాదాపు తుడిచిపెట్టుకుపోయిందని అన్నారు.

**NSD**

------------------------

## FINANCE- PAN 2.0

ప్రస్తుతం పాన్ కార్డులు కలిగి ఉన్నవారు.. క్యూఆర్ కోడ్‌తో వస్తున్న కొత్త కార్డు కోసం తప్పనిసరిగా దరఖాస్తు చేయాల్సిన పనిలేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రస్తుత పాన్ కార్డులన్నీ చెల్లుబాటవుతాయని తెలిపింది. ప్రస్తుత పాన్ కార్డులను అప్‌డేట్ చేశాక వారి నమోదిత ఇ-మెయిల్‌కు ఇ-పాన్ వస్తుందని, ఇందుకు ఛార్జీలేమీ చెల్లించనక్కర్లేదని పేర్కొంది. క్యూఆర్ కోడ్‌తో కొత్త కార్డు భౌతికంగా కావాలంటే మాత్రం, దేశీయంగా డెలివరీకి 50 రూపాయలు, అంతర్జాతీయ డెలివరీకి 15 రూపాయలతో పాటు వాస్తవ పోస్టల్ ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుత పాన్ కార్డు దారులు పేరు, చిరునామా, ఇతర వివరాల్లో మార్పులుంటే పాన్ 2.0 వ్యవస్థ యాక్టివేట్ అయ్యాక ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చని వివరించింది.

**NSD**

--------------------

## US PREZ-CEASEFIRE

గాజాలో కాల్పుల విరమణ, బందీల విడుదల కోసం టర్కీ, ఈజిప్టు, ఖతార్ నాయకులతో చర్చలు జరుపుతామని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తెలిపారు. మరోవైపు అమెరికా మధ్యవర్తిత్వంతో హెజ్‌బొల్లా, ఇజ్రాయెల్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చింది. కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సంగతిని బైడెన్ ప్రకటించారు. ఈ ఒప్పందం ప్రకారం లెబనాన్ నుంచి ఇజ్రాయెల్ 60 రోజుల్లో తన బలగాలను ఉపసంహరించుకుంటుందని తెలిపారు. లెబనాన్ సార్వభౌమత్వాన్ని ఇజ్రాయెల్ గౌరవించాలని తాజా కాల్పుల విరమణ ఒప్పందం కుదరడంలో కీలక భూమిక పోషించిన ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ కోరారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ స్వాగతించారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని భారత్ స్వాగతించింది.

**NSD**

----------------

**NT. DEEP DEPRESSION**

బంగాళాఖాతంలో ఫెంగల్ తుపాను సాయంత్రానికి తీవ్ర వాయుగుండంగా మారనుంది. ఈ నెల 30న తమిళనాడులోని కారైకల్ – మహాబలిపురం మధ్య తీరం దాటనుంది.

**NSD**

------------------

**SHUKLA :: ANJALI MP-I 28.11.2024**

**JHARKHAND CM - SWEARING-IN**

JMM leader Hemant Soren will be sworn-in as Chief Minister of

Jharkhand today. Governor Santosh Kumar Gangwar will administer the oath of office and secrecy to Mr Soren at a function organised at Morhabadi Maidan in Ranchi at 4 PM. Talking to reporters in Ranchi Hemant Soren said he has invited Prime Minister Narendra Modi and Home Minister Amit Shah along with leaders of INDIA bloc for the ceremony.

**( S/B Hemant Soren)**

Our correspondent reports that elaborate arrangements have been made for swearing-in ceremony.

**[V/C - K K LAL]**

***Hemant Soren will today take oath of Chief Minister of Jharkhand for the fourth time. Besides Congress President Malikarjun Khadge, Leader of opposition in Lok Sabha Rahul Gandhi, West Bengal Chief Minister Mamta Banerjee, Delhi former Chief Minister Arvind Kejriwal is scheduled to attend swearing-in ceremony. Former UP Chief Minister Akhilesh Prasad Yadav, and Senior RJD leader Tejaswi Prasad Yadav will also attend the function. Meghalaya CM Conrad Sangma, Punjab CM Bhagwant Mann, and Himachal Pradesh CM Sukhvinder Singh Sukhu are also likely to attend the function. All schools in Ranchi have been closed today to avoid traffic congestion. Krishna Kumar Lal, Akashwani News,***

**K.K.Lal/ Jharkhand/Mail/0519**

**BAIG: SR** **NP-II**
**27/11/24**

**US PREZ-CEASEFIRE**

US President Joe Biden announced that the US will work with regional powers, including Turkey, Egypt, Qatar, and Israel, to push for a ceasefire in Gaza.

Biden's comments came shortly after a ceasefire agreement was reached in Lebanon between Israel and Hezbollah, ending nearly 14 months of conflict.

On X, President Biden stated that in the coming days, the US would push for a ceasefire in Gaza with the goal of releasing hostages and ending the war without Hamas in power.

Hamas reacted positively to the ceasefire in Lebanon, signaling a

willingness to consider a similar truce in Gaza but rejected Israel's demands.

According to the Hamas-run health ministry, more than 44,000 people have been killed and over 104,000 injured in Gaza since the conflict began.

US National Security Adviser Jake Sullivan confirmed that President Biden had agreed with Israeli Prime Minister Benjamin Netanyahu to make another attempt at a Gaza ceasefire, following months of unsuccessful negotiations.

**<><><>BAIG/SOURCES/0149 HRS**

**BAIG::SUSHMA NP-I 27.11.2024**

**NT. DEEP DEPRESSION**

The deep depression over the southwest Bay of Bengal moved at a speed of ten kilometers per hour and was centered 100 km southeast of Trincomalee, 320 km southeast of Nagapattinam, 420 km south-southeast of Puducherry, and 500 km south-southeast of Chennai.

In its forecast, the Regional Meteorological Department indicated that the system is likely to move north-northwestward, skirting the Sri Lanka coast, and intensify into a cyclonic storm within the next 12 hours. After that, it is expected to continue moving north-northwestward and approach the North Tamil Nadu and Puducherry coast as a deep depression around the morning of 30th November.

**<><>Joy/Chennai/MAIL/2309 HRS**

**PKM EP-I 27.11.2024**

**FINANCE- PAN 2.0**

Ministry of Finance has said that PAN 2.0 Project, which has been approved by the Union Cabinet, is a transformative initiative to modernise taxpayer registration through advanced e-governance.

The Ministry added that this project aims to streamline and modernise the process of issuing and managing Permanent Account Number-PAN and Tax Deduction and Collection Account Number-TAN,

making it more user-friendly and efficient. PAN 2.0 also aims to revolutionize the existing system by integrating all PAN and TAN services into a unified portal, ensuring a seamless and paperless process. It added that free e-PAN services and simplified updates enhance convenience for taxpayers. The Ministry added that old PAN cardholders need not worry as existing PAN cardholders are not required to apply for a new PAN under the upgraded system. The current valid PAN cards will remain fully operational under PAN 2.0 unless holders request an update or correction. It said, no new PAN card will be issued unless a specific request for updates or corrections is made. The PAN 2.0 Project adopts global standards to enhance taxpayer registration with seamless digital processes and strong data security.

**<><> Anand 2033**

**RS -LS ADJOURN:**

Both the Houses of Parliament have been adjourned for the day following opposition's ruckus over various issues including alleged bribery charges against a prominent business group. When the Rajya Sabha reassembled at 11.30 after first adjournment, Members from Congress, Left, DMK, TMC, SP, AAP and others continued to raise the issues forcing adjournment of the House for the day. In the Lok Sabha, when the Lower House met after the first adjournment at 12 noon, Opposition Members from Congress, Samajwadi Party, DMK, TMC and others trooped into the well raising slogans over alleged bribery charges against a prominent business group and other issues. The presiding officer repeatedly urged for order in the House but they continued with their protest. This forced adjournment of the house for the day.

**PKM EP-I 27.11.2024**

**JPC WAQF - OPPOSITION MPs**

Opposition MPs today walked out of the meeting Joint Parliamentary Committee JPC alleging that the committee had left many state boards unheard and had announced its intention to table the draft report on 29th of this month in the Lok Sabha. The Opposition leaders have demanded an extension of the JPC's tenure. The Opposition MPs said, the committee has not visited states like Bihar and West Bengal and the Delhi, Jammu and Kashmir, Punjab and Uttar Pradesh governments have not been heard. They also alleged that the committee is not taking the process seriously.

**<><>ANUPAM/1830**

**PKM EP-I 27.11.2024**

**BJP-EVM ALLEGATIONS**

BJP today criticized the Congress President Mallikarjun Kharge for his remark on EVM. Addressing media in New Delhi today, Party Spokesperson Sambit Patra said, congress raises questions on EVMs, only when it loses the election.

Mr Patra said, congress has been sidelined almost in every state. Even in Jharkhand Assembly elections, Congress won lesser seat than BJP. He said, in Maharashtra elections, where the BJP led Mahayuti has registered a landslide victory, the Congress has been almost wiped out. Mr Patra also took exception to the remarks of Mr Kharge that the votes of SCs, STs, OBCs and poor are getting wasted due to EVM. The BJP spokesperson said that such thinking of Congress is an insult to these communities.

**ANAND/1808**

**PKM: MEENU DP-I 27.11.2024**

**PARL - BANGLADESH ATTACK REAX**

Union Minister Giriraj Singh today sought the intervention of the United Nations in the matter of attack on Hindus in Bangladesh. Talking to reporters outside Parliament, Mr Singh said that the incident reflects that the interim government of Bangladesh is in the clutches of fundamentalists. He said, such attacks are against humanity. The Minister also questioned the silence of Congress and other opposition parties in the matter. Speaking to the media outside Parliament, Janasena Party Chief and Andhra Pradesh Deputy Chief Minister Pawan Kalyan said, it is very painful to see what is happening in Bangladesh. He said, if anything happens in Palestine, an entire ecosystem will echo their pain but when it happens in Bangladesh, no one responds. Senior Trinamool Congress MP Saugata Ray said, whatever happens in Bangladesh affects West Bengal. He said the arrest of the ISKCON priest is unwarranted. Mr Ray said, India should intervene in the matter diplomatically.

**<><>PARLIAMENT TEAM/1626**

**BAL VIVAH:** Union Government today launched a national campaign, Bal Vivah Mukt Bharat in New Delhi today. The primary agenda of the campaign is to make India a child marriage-free nation. Launching the

campaign, Union Women and Child Development Minister Annpurna Devi said the government has identified 130 districts, where this campaign will be run in a focused manner. She highlighted that child marriage is not just a criminal offence but also a human rights violation. The Minister said that the Bal Vivah Mukt Bharat campaign is a non-stop effort that will continue till India is free from the evil of child marriage. During the event, Women and Child Development Minister Annpurna Devi also unveiled the Child Marriage-Free Bharat portal. NSD 10

**VBQUIZ:** Prime Minister Narendra Modi urged youngsters to take part in quiz, which can ensure them to be a part of historic Viksit Bharat Young Leaders Dialogue. The Viksit Bharat Challenge is a four-stage competition, which invites young people to participate and contribute ideas. The Challenge with an all-India digital quiz competition till 5th of next month. This competition is open to all individuals aged between 15 to 29. NSD 6

**LS-WAQF:** Union Minister of Minority Affairs Kiren Rijiju today informed the Lok Sabha that around 59 thousand Waqf properties are facing encroachment in the country. In a written reply in the Lok Sabha, the Minister said as per sections of the Waqf Act, the Chief Executive Officer of State Waqf Board has the power to take legal action against unauthorized occupation and encroachment of Waqf properties. NSD 5